RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana

సంచిక : 351 సంపుటి : 02 మంగళవారం 11-11-2025 పేజీలు -8 వెల: రూ. 05.00

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

## స్పీకర్ పై ధిక్కరణ పిటిషన్



- ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం
- గడువులోగా విచారించని స్పీకర్
- మరోమారు సుప్రీం గడప తొక్కిన బీఆర్ఎస్

న్యూఢిల్లీ, నవంబర్ 10 అక్షర వేదం

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న -మిగతా 2 లో

## అన్నికోణాల్లో దర్యాప్తు సాగుతోంది

- ఎర్రకోట వద్ద జరిగిన పేలుగు ఘటన
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి






## ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు


- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 8మంది మృతి..పలువురికి గాయాలు
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు

న్యూఢిల్లీ నవంబర్ 10 అక్షర వేదం

దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. -మిగతా 2 లో

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు

### పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి




- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు
- 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో
- ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

హైదరాబాద్, నవంబర్ 10 అక్షర వేదం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ -మిగతా 2 లో



# అందెశ్రీ అస్తమయం

### అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత

తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ.. జయహే తెలంగాణ

మాయమైన మనిషి అందెశ్రీ



- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కేసీఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 10 అక్షర వేదం

మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర -మిగతా 2 లో

## నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు




- 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్
- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

పాట్నా, -నవంబర్ 10 అక్షర వేదం

బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపాల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు.తొలి దశలో మాదిరిగా -మిగతా2 లో

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 10 అక్షర వేదం

శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. -మిగతా 2 లో

## యూపీ స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

- పిల్లలకు దేశభక్తి అలవాటు చేయాలన్న యోగి



లక్నో, నవంబర్ 10 అక్షర వేదం

ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇకమీదట వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా ఆలపించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు గోరఖ్‌పుర్‌లో 'ఏక్తా యాత్ర పేరిట నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇలా ప్రతీ పాఠశాలలో జాతీయ గేయాన్ని పాడటం ద్వారా.. పిల్లలకు చిన్ననాటి నుంచే దేశభక్తితో పాటు జాతీయ గేయంపై గౌరవభావం వంటివి అలవడతాయన్నారు. వందేమాతరంను వ్యతిరేకించే వారు దేశ ఐక్యత, సమగ్రతను అవమానించినట్టేనని ఈ సందర్భంగా యోగి అన్నారు. దేశంలో నివసించే ప్రతి పౌరుడూ విధేయతగా, ఐక్యత కోసం పనిచేయాలని కాంక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు. కులం, ప్రాంతం, భాషల పేరుతో సమాజాన్ని విభజించే వంటి అంశాలను గుర్తించి -మిగతా 2 లో

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా



- ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్

హైదరాబాద్, నవంబర్ 10 అక్షర వేదం

భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ -మిగతా 2 లో

## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

- ఆధారాలతో ఈసీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్
- చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, - నవంబర్ 10 అక్షర వేదం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన -మిగతా 2 లో



# అందె శ్రీ అస్తమయం.

(మొదటి తరువాయి)

ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం



అందుకున్నారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అన్ని కోణాల్లో దర్యాప్తు సాగుతోంది

## ఎర్రకోట వద్ద జరిగిన పేలుగు ఘటన కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,**
ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన భారీ పేలుడు ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వేగంగా స్పందించారు. ఈ ఘటనపై అన్ని కోణాల నుంచి దర్యాప్తు జరుపనున్నట్టు చెప్పారు. 'సాయంత్రం 7 గంటలకు పేలుడు జరిగింది. ఎర్రకోట సమీపంలోని సుభాష్ మార్గ్ ట్రాఫిక్స్ సిగ్నల్ వద్ద కారులో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో పలువురు పాదచారులు గాయపడగా, కొన్ని వాహనాలు దెబ్బతిన్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం పలువురు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు జరిగిన 10 నిమిషాల్లోనే ఢిల్లీ క్రైం బ్రాంచ్, ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ టీమ్‌లు, ఎఫ్ఎస్ఎల్ టీమ్‌లు




కూలంకషంగా దర్యాప్తు జరుపుతున్నాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలు పరిశీలించాలని ఆదేశాలిచ్చాం. ఢిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌చార్జితో మాట్లాడాను. వారిరువురూ ఘటనా స్థలి వద్ద ఉన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరుపుతాం. ఆ వివారాలను పబ్లిక్‌కు తెలియజేస్తాం. ఆసుపత్రికి స్వయంగా వెళ్లి క్షతగాత్రుల పరిస్థితిని తెలుసుకుంటాను' అని అమిత్‌షా తెలిపారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటన పై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించాలని ఆదేశించాం. ఢిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్‌తో మాట్లాడాను. వారు ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తాం. వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతాం అని అమిత్ షా తెలిపారు. అంతకుముందు ఈ ఘటనపై అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను ఆయనకు కమిషనర్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను కేంద్ర హోంమంత్రి ఆరా తీస్తున్నారు.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

(మొదటి తరువాయి)

ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

(మొదటి తరువాయి)

నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు.

## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

(మొదటి తరువాయి)

ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు.

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి తరువాయి)

మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

## ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

(మొదటి తరువాయి)

ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం ఢిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయఅని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

## స్పీకర్ పై ధిక్కరణ పిటిషన్

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

## నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

(మొదటి తరువాయి)

ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

## యూపీ స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

(మొదటి తరువాయి)

ఎప్పటికప్పుడు వాటిని వ్యతిరేకించాలని యోగి సూచించారు. ఇలాంటి విభజనలు కొత్త జిన్నాలను సృష్టించే కుట్రలో భాగమని అని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో నూతన జిన్నాలకు తెరలేపకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్య ఉద్యమ సమయంలో ఎందరికో స్ఫూర్తి రగిలించిన 'వందేమాతరం' గేయాన్ని 1875 నవంబర్ 7న బంకిం చంద్ర ఛటర్జీ రచించారు. ఇది తొలిసారిగా 'ఆనంద్‌మఠ్' నవలలో ప్రచురితమైంది. ఈ గేయానికి 2025 నవంబర్ 7 నాటికి 150 వసంతాలు పూర్తయ్యాయి. దీనిని ఏడాది పాటు దేశవ్యాప్తంగా ఓ ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించాలని ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీఎం నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 'వందేమాతరం' అనే పదం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం సహా.. నూతన భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని మోదీ పేర్కొన్నారు.

# డాక్టర్ మాధవ రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సర్వే పనులకు భూమి పూజ చేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**అక్షర వేదం/ వనపర్తి:**
డాక్టర్ మాధవ రెడ్డి ఉచిత వైద్య సేవలకు దక్కిన గౌరవం ఎత్తిపోతల పథకం ద్వారా
6 గ్రామాలు, 13 గిరిజన తాండాలలో 5వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది వనపర్తి నియోజకవర్గంలోరాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి ప్రత్యేక చొరవతో ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు 5 వేల ఎకరాలకు సాగు నీరు అందించే కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మార్చి 2 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి బహిరంగ సభలో వనపర్తి పట్టణంలో, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేసిన శ్రీ ,శే డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి పేరును ఖరారు చేసిన సమయంలో సభలో హర్ష ధ్వనులు హొరెత్తాయి. ఈరోజు మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట సర్వే పనులకు చిన్నారెడ్డి భూమి పూజ చేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ జూరాల, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ,బీమా ఇరిగేషన్ ప్రాజెక్టుల నుంచి ఎలాంటి సాగునీరు అందక కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలు సాగునీరు కు నోచుకోలేదు. ఈ ప్రాంతాలకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరగా



డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా 5000 ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రాజెక్టును మంజూరు చేశారని తెలిపారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల మాధవరెడ్డి(కాశిం నగర్ )లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని చిన్నారెడ్డి తెలిపారు.
B8 నుంచి రామన్న గట్టు రిజర్వాయర్ కి నీళ్లు తెచ్చి అక్కడి నుంచి మూడు మూడు లిఫ్టుల ద్వారా ఈ ప్రాంత రైతన్నలకు సాగునీరు అందిస్తామని అన్నారు. మొదటి లిఫ్టు ద్వారా కాసిం నగర్ కు 1,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని రెండో లిఫ్ట్ దత్తాయపల్లి, అంజరగిరి కి 1,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని మూడో లిఫ్ట్ జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి లకు 3,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. సర్వే పనులకు భూమి పూజ చేసుకున్నామని లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శరవేగంగా పూర్తి అవుతాయి అని అన్నారు. సర్వే పనులకు ప్రజా ప్రభుత్వం 22 లక్షలు మంజూరు చేసిందని సర్వే పనులు పూర్తి చేసుకొని డిపిఆర్ కు సమర్పిస్తారని ప్రభుత్వం ఆమోదం తెలిపిన వెంబడే లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మొదలుపెడతామని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు వనపర్తి నియోజకవర్గం ప్రముఖ డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి పేరు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని త్వరగా పనులు పూర్తి చేసి రైతన్నలకు సాగునీరు అందిస్తామని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసి జిల్లెల మాధవరెడ్డి పేరు పెట్టినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కి చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు, నందిమల్ల రాము, కాశీంనగర్ రైతులు, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ఆదరణ ఉంది

**- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**అక్షర వేదం/ వనపర్తి :**
గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సుకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ పూర్వం వ్యవసాయం చేస్తే రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు, గేదెలు అధికంగా ఉండడంతో వాటి పేడను వ్యవసాయం పొలంలో చల్లి ఆర్గానిక్ వ్యవసాయం చేసే వారని అన్నారు. నేటి కాలంలో రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు ,గేదెలు కనిపించకుండా తగ్గాయి కాబట్టి జంతువుల పేడ లేకపోవడంతో రసాయనాలు వాడి పంటలు పండిస్తున్నారు అని అన్నారు. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ ఆ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహకారంతో ఆవుల పేడ ప్రభుత్వమే కొని ఆ రాష్ట్ర రైతులకు సబ్సిడీ కి అందించి ఆర్గానిక్ వ్యవసాయనికి సహకరించేది అని అన్నారు. భారతదేశ జనాభా గణనీయంగా పెరగడంతో జనాభాకు సరిపడు ఆహారాన్ని అందించేందుకు కొత్త రకపు వంగడాలను దిగుమతి చేసుకొని ఆహార ఉత్పతులు పెంచుకున్నామని అన్నారు. కొత్త రకపు



పొంగడాలు అధిక రసాయనిక ఎరువుల వాడకతో అధిక దిగుబడి నిచ్చి రైతుకు లాభం చేకూరేలా ఉండడంతో రైతులు ఎక్కువగా కొత్త వంగడాలకు అలవాటు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతు పక్షపాతిగా పనిచేసేందని, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, వ్యవసాయ పనిముట్ల పై సబ్సిడీలు ఇచ్చి ఆదుకున్నదని అన్నారు. మహారాష్ట్రకు చెందిన పాలేకర్ రైతు సేంద్రియ వ్యవసాయం ద్వారా వ్యవసాయం చేస్తూ దేశంలోనే ఉత్తమ అవార్డులు అందుకుంటున్న విషయం తెలుసుకొని పాలేకర్ కు రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు నగదు, ప్రశంస పత్రం అందజేసి సత్కరించిందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం చేయడానికి ముఖ్యంగా పాడి పరిశ్రమ ముఖ్యమని అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం చేయడానికి రైతులు మొగ్గు చూపి వ్యవసాయం చేస్తే రోగాలు తగ్గి, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. సేంద్రియ వ్యవసాయం చేయడానికి గ్రామంలో 125 మందిని ఎంపిక చేసుకొని 125 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని అందుకు గ్రామ రైతులు సహకరించి ప్రకృతి వ్యవసాయం చేయాలని అన్నారు. జయన్న తిరుమలపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసి వ్యవసాయ ఉత్పత్తులను జిల్లా ,రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవాలని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయ సదస్సుకు జిల్లా వ్యవసాయ అధికారులు మల్లికార్జున్ గౌడ్ , భాస్కర్ రెడ్డి , కరుణ శ్రీ, పాలెం శాస్త్రవేత్త డాక్టర్ స్వప్న పాల్గొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జయ న్న తిరుమలాపురం గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, బోజ్జయ్య, లోకేష్ రెడ్డి, బాల్ ఈశ్వర్, రాఘవరెడ్డి, పర్వతాలు పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# నూతన సిటీ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ శంకుస్థాపన..

**- భూమి పూజలో పాల్గొన్న తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి.**

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: నవంబర్ 10,**
పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న నూతన రాచకొండ సీపీ కార్యాలయం ఆవరణలో నూతన సిటీ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ శంకుస్థాపనలో తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. క్రైమ్ లలో నూతన టెక్నాలజీతో దొంగలు దూకుడు ఆరంభించారని వారికి కళ్లెం వేయడానికి రాచకొండ సీపీ కార్యాలయంలో అన్ని సదుపాయాలతో నూతన టెక్నాలజీతో ప్రత్యేక ట్రైనింగ్ ఇవ్వనున్నామని, సైబర్ క్రైమ్, రోడ్డు సేఫ్టీ పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోనున్నామని మేడిపల్లిలో నూతన సీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో తెలంగాణ డిజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం






స్వీకరించారు. ఆపై భూమి పూజలో పాల్గొని అక్కడే ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ చైర్మన్ మురళీకృష్ణ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా సుమారు నాలుగు కోట్ల రూపాయల ద్వారా సిటీ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. రాచకొండ కమిషనరేట్ ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా పూర్తిస్థాయి భవనం లేకపోవడం, అదేవిధంగా సిటీ ట్రైనింగ్ సెంటర్ కూడా లేకపోవడం, కొంత లోపంగానే ఉందని, అది నేటితో తీరానున్నాదని అన్నారు. ఈ భవన నిర్మాణానికిదివిస్ లేబరేటరీ యాజమాన్యం నాలుగు కోట్ల రూపాయలు దాతగా ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫౌండేషన్ కార్యక్రమంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు, భవన నిర్మాణానికి దాతగా దిలీప్ లాబోరేటరీస్ ప్రతినిధులు, ఇతర పోలీస్ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి మెకానికల్ ఐఓటి వర్క్ షాప్ ను ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్

**అక్షర వేదం: నవంబర్ 10,రామగిరి**
మంథని జెఎన్టియు ఇజజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి మెకానికల్ ఐఓటి వర్క్ షాప్ సోమవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ ను కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ప్రారంభించారు .కళాశాలకు చెందిన మూడవ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు వైజాగ్ కు చెందిన టెకిబోట్ సంస్థ సహాయంతో వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు. వర్క్ షాప్ కు హైద్రాబాద్, వరంగల్ కొండగట్టుతో పాటు మంథని కళాశాలకు చెందిన 160 మంది విద్యార్థులు హాజరై తమ ప్రాజెక్టులను వివరించారు. మొదటి రోజున డిస్టెన్స్ మానిటరింగ్, హెూం ఆటోమేషన్, రిలే కంట్రోల్ యూజింగ్ డాష్ బోర్డు, రిఫ్రిజిరేషర్ సిస్టం, స్మార్ట్ ఫ్యాన్ కంట్రోల్ త్రూ టెంపరేచర్ మానిటరింగ్ ప్రాజెక్టుల థియరీలను వివరించారు. రెండోవ రోజున ప్రాజెక్టు మోడల్స్ తయారు చేస్తారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ ఎం. ఉదయ్ కుమార్, కన్వీనర్ శివరామకృష్ణ, ఫ్యాకల్టీ సలహాదారులు స్వప్న, మధు, టెకిబోట్ సిఇవో వెంకట్ రెడ్డి, ట్రైనర్స్ జ్యోష్ని, చరణ్, స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ ఫిరోజ్ ధమ్రాజ్, మేఘన, గోవర్ధన్, త్రిష తదితరులు పాల్గొన్నారు.






# పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి జి.ఎం,కమిషనర్

**అక్షర వేదం: నవంబర్ 10,రామగిరి**
ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు ఏర్పాటుచేసిన క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సీఎంపిఎఫ్ కమిషనర్ హరిపచౌరి లు అన్నారు. సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, గోదావరిఖని శాఖ, సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించనున్న శిబిరాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సీఎంపిఎఫ్ కమిషనర్లు హరిపచౌరి, డాక్టర్ కె.గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైవ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని, దానిని మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి సంస్థ వారు సంయుక్తంగా కలిసి పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి రెండు రోజులపాటు ఈ క్యాంపును పెట్టడం జరిగిందని, లైవ్ సర్టిఫికెట్ ను మొబైల్ ఉమాంగ్ అనే యాప్ ద్వారా చేసుకొనుటకు అవకాశం కలదని, ఉద్యోగ విరమణ పొంది పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు ఎవరైనా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్యాంపు మంగళవారం కూడా ఇక్కడ కొనసాగించడం జరుగుతుందని ఇట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం అధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తోపాటు ఇతర అధికారులు, సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి



**అక్షర వేదం/మంథని, నవంబర్10:**
మంథని మండలంలోని వెంకటాపూర్ క్రాస్ రోడ్ వద్ద సోమవారం రోజున ప్రమాదకరమైన ఘటన చోటు చేసుకుంది. కాటారం నుండి మంథనికి వైపు బైక్ పై వస్తున్న తాళ్లూరి సాయి శ్రావణ్ తండ్రి జయ రంగ స్వామి వయస్సు 26 సం"లు కులం వైశ్య మంచిర్యాల వాసి అదుపు తప్పి చెట్టును ఢీకొని ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు సింగరేణి జాబ్ ట్రైనింగ్ లో ఉన్నాడు. మంథని పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరగడానికి గల కారణాన్ని గుర్తించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

## ఓ ఆరని జ్వాల!
## ఓ ప్రజా గొంతుక!అందెశ్రీశకం!!!



తెలంగాణ పోరు బాటలో
కలంయోధునిగా నిశ్శబ్ద విప్లవమై
పదాల వాడి వేడి అగ్గిరవ్వలతో
చురకత్తిలాంటి పదునైన
అక్షరాయుధాన్ని చేబూని
ఓ కొదమ సింహమై గర్జించిన
పాలకుల గుండెల్లో బాకుల్ని నింపిన
పేదల పాలిట గొంతుకగా
తిరుగుబాటు బావుటా నెగరేసిన
కన్నీటి గాథలతో చలించిన
దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా
జానపదుల్లో జవసత్వాలను నింపి
వారిని తట్టి లేపే క్రమంలో
శక్తియుక్తులెన్నో కూడగట్టుకొని
పిడుగు లాంటి శబ్ద నాదంతో
నివురు గప్పిన నిప్పు కణికయై
రాజుకొని మండే ఎర్రటి సూర్యుడై
ఆకలి చితి మంటల్లో
జ్వలించే ఓ ఆశాదీపమే అందెశ్రీ!
పేదోడి శబ్దనాడుల్లో కొలువుదీరిన
ఓ గొప్ప మానవతా వాది అందెశ్రీ!!
ఓ ఆరని జ్వాల!
ఓ ప్రజా గొంతుక అందెశ్రీశకం!

పరాంకుశం రఘు నారాయణ
గ్రామం: తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి:9949749987

## ఖనిలో బాబా శతవర్ష వేడుకలు






**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్10**
శ్రీ సత్యసాయి బాబా వారి శతవర్ష (100 వ జయంతి) వేడుకలు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, గోదావరిఖని ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా అఖండ భజన 24 గంటలు భజన శనివారం సాయంత్రం 6.గంటల నుండి ఆదివారం సాయంత్రం 6గంటల వరకు గ్లోబల్ అఖండ భజన నిర్వహించారు. తర్వాత నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, రగ్గులు దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బి. వెంకటస్వామి పాల్గొని స్వామివారి సందేశం వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్స్ కే.రాజేశం, ఇ.మల్లయ్య, కే.రాంబాబు, కన్వీనర్ శంకరయ్య, సమితి కోఆర్డినేటర్స్ సత్యనారాయణ, కిషోర్, మధునయ్య, శంకర్, దుర్గయ్య, కిష్టయ్య, ఈశ్వరరావు, మహిళా సభ్యులు నర్మద, లక్ష్మి, అరుణ, శైలజ, రాజేశ్వరి, సరోజన పాల్గొన్నారు.

## కురవి లో ఈ...రేకుల షెడ్ కిరాయి నెలకు రూ.2,25,000 /-

- రోజుకు రూ.7,500/-
- గత సంవత్సరం నెలకు రూ.85 వేలు...





**అక్షర వేదం/కురవి మండల కేంద్రం, మహబూబాబాద్ జిల్లా:-**
నవంబర్ 10.ఈ..సంవత్సరం రూ. 2.25లక్షలకు దక్కించుకున్న బుక్క శంకర్ రావు..కురవి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం తూర్పుద్వారం పక్కనే ఉన్న రేకులషెడ్ కు రికార్డు కిరాయి..ఇక్కడ అమ్మేది..., కొబ్బరికాయలు, పూజాసామాగ్రి మాత్రమే...
గుడికి కిరాయి కడుతారా...!
వీరభద్రునికి విభూతి పూస్తారా..!
గతంలోనూ బహిరంగవేలంలో పాడినంత ధర కాకుండా.., తక్కువ చేసి కిరాయిలు చెల్లించారంటూ గుస..గుసలు...

## చేనేత,జౌళి శాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా నియామకమైన సింగరేణి సీనియర్ సహాయకులు భోగ సతీష్ కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం

-భోగ సతీష్ ను అందరు స్ఫూర్తిగా తీసుకోవాలి
-ఇదే పనితీరుతో రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలి
-జింగిటి రాజశేఖర్ పిఓ
-టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి





**అక్షర వేదం:నవంబర్ 10,రామగిరి**
సింగరేణి ఆర్జి3 ఓసీ1 కార్యాలయ సీనియర్ సహాయకులు బోగ సతీష్ ఇటీవల ప్రకటించిన గ్రూప్2 ఫలితాలలో కరీంనగర్ లోని చేనేత,జౌళి శాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా నియామకమై సింగరేణి ఉద్యోగాన్ని వదిలి వెళుచున్న సందర్భంగా తోటి క్లరికల్ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు.ఓసి1 ప్రాజెక్టు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో పూలమాల, టవల్,చేనేత కండువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు,జ్ఞాపికలు,స్వీటు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు జింగిటి రాజశేఖర్,ప్రవీణ్ విఫాటింగ్,కాలరీ మేనేజర్ రావుల పాపయ్య,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ కార్యాలయంలో భోగ సతీష్ నిగర్వీగా, కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని, సిన్సియారిటీని కొనియాడుతూ సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి న్యాయం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగానికి పట్టుదలతో ప్రయత్నించి గ్రూప్2 అధికారిగా ఎన్నికైన తీరును అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.వారింకా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలని అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా భోగ సతీష్ మాట్లాడుతూ తాను సింగరేణికి వచ్చేటప్పటికి ఇక్కడి వాతావరణాన్ని ఊహించలేదని, ఆత్మీయంగా ఆహ్వానించి తనకు సహకరించిన సింగరేణి సంస్థ,అధికారులు,తోటి ఉద్యోగులను ఎప్పటికీ మరువనని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హరికిషన్ రావు,మూర్తి, అఖిల్ అలీ,ప్రశాంత్,రామకృష్ణ,రాజు,పోతరాజు రవి, ఫణింద్ర, నబి,కిరణ్, శంకర్,సమత,దామోదర్ రావు,కొలిపాక సారయ్య,నవ్య,రణధీర్ రెడ్డి, రాజశేఖర్,రోహిణి లతోపాటు క్లరికల్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్య వ్యక్తి సర్వాంగీన వికాసానికి ఆయుధం

### ( జాతీయ విద్యా దినోత్సవం నవంబర్ 11ని పురస్కరించుకొని)



భారతదేశ తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నవంబర్ 11న భారతదేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. దేశ విద్యా వ్యవస్థను ఏర్పాటు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ రోజు ప్రాముఖ్యత ఇక్కడ ఉంది:

**1.ఆజాద్ వారసత్వాన్ని గౌరవించడం:** భారతదేశ విద్యా వ్యవస్థకు ఆయన చేసిన కృషిని గుర్తించడం.
2. విద్యను ప్రోత్సహించడం: దేశ భవిష్యత్తును రూపొందించడంలో విద్య యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయడం.
**3. విద్యా విధానాలపై ప్రతిబింబించడం :** విద్యా వ్యవస్థలను మెరుగుపరచడంపై చర్చలను ప్రోత్సహించడం.
**4. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేందుకు :** విద్యార్థులు మరియు విద్యావేత్తలను శ్రేష్ఠత కోసం కృషి చేయడానికి ప్రేరేపించడం.

ఈ రోజు దేశ నిర్మాణంలో విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది మరియు విద్య నాణ్యతను మెరుగుపరచడానికి ప్రయత్నాలను ప్రోత్సహిస్తుంది.భారతదేశంలో విద్య అనేది సమగ్ర చైతన్యానికి మూలం, ఆయుధం. ఇది వ్యక్తిగత వృద్ధికి, సామాజిక చలనశీలతకు మరియు దేశ అభివృద్ధికి చాలా ముఖ్యమైనది. ఎందుకో ఇక్కడ ఉంది:

**1. ఆర్థిక వృద్ధి:** విద్య ప్రజలు నైపుణ్యాలను సంపాదించడానికి, మెరుగైన ఉద్యోగాలు పొందడానికి మరియు ఆర్థిక వ్యవస్థకు దోహదపడటానికి సహాయపడుతుంది. ఇది భారతదేశ వృద్ధి కథకు కీలకమైన డ్రైవర్.
**2. సామాజిక చలనశీలత:** విద్య వ్యక్తులు మరియు కుటుంబాలకు గేమ్-ఛేంజర్ కావచ్చు. ఇది పేదరికం మరియు అసమానతల చక్రాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది.
**3. మెరుగైన ఆరోగ్యం మరియు శ్రేయస్సు:** విద్యావంతులు తమ ఆరోగ్యం గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకుంటారు, ఇది తమకు మరియు వారి కుటుంబాలకు మెరుగైన ఫలితాలకు దారితీస్తుంది.
**4. సాధికారత:** విద్య వ్యక్తులు, ముఖ్యంగా మహిళలు, వారి జీవితాలు, కుటుంబాలు మరియు సమాజాల గురించి ఎంపికలు చేసుకోవడానికి అధికారం ఇస్తుంది.
**5. ప్రపంచ పోటీతత్వం:** భారతదేశం ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి బాగా చదువుకున్న శ్రామిక శక్తి అవసరం.

అయితే, భారతదేశం ఇప్పటికీ సవాళ్లను విద్యను అందించడంలో అనేక సమస్యలను ఎదుర్కొంటోంది:
- నాణ్యమైన విద్యను పొందడం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో
- అధిక డ్రాపౌట్ రేట్లు
- విద్యా అవకాశాలలో అసమానతలు ఉన్నాయి.
- భవిష్యత్ లో అన్ని విధాలుగా విద్యా విదానంలో మార్పులు జరిగి వర్తమాన పరిస్తుతులకు అవసరం మయ్యే విద్యను ప్రభుత్వాలు అందించ బడి మెరుగు అయినా అందిస్తాయని ఆశిద్దాం.


## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



**అక్షర వేదం/మంథని,నవంబర్10:**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వర్యంలో మంథని మండలంలోని కన్నాల,ఖానాపూర్,గోపాల్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న,గుంజపడుగు,నాగారం, గద్దలపల్లి,బిట్టుపల్లి,చిన్న ఓదాల,విలోచవరం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి మంథని ఏఎంసిలో రైతుల సౌకర్యార్థం రూ.28లక్షల వ్యయంతో 2 ప్యాడి డ్రెమిషన్స్ అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు.ఈ సౌకర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు జిల్లా యంత్రాగాన్ని ఆదేశించారన్నారు.మంథని ప్రాంత రైతులు,ప్రజల అవసరాలను గుర్తించి సౌకర్యాలను వారు ఏర్పాటు చేస్తారన్నారు.ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ సంఘం సిబ్బంది,డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు..

## ఢిల్లీలో భారీ పేలుడు.. 9 మంది దుర్మరణం..

-గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని. కోరుకుంటున్నాను
-మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షులు జొర్రీగల శ్రీనివాస్





**అక్షర వేదం/ హైదరాబాద్**
ఢిల్లీలో భారీ పేలుడుతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకుంది. ఎర్రకోట దగ్గర కారులో పేలుడు సంభవించింది. మెట్రోస్టేషన్ దగ్గర నిలిపిన కారు నుంచి బ్లాస్ట్ జరగడంతో.. జనం భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. పలువురికి గాయాలు అవ్వగా, ఐదు కార్లు ధ్వంసం అయ్యాయి. పేలుడుపై పోలీసులు వెంటనే అలెర్ట్ అయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది చేరుకుని.. మంటలు ఆర్పారు. సాయంత్రం 6.52 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. తాజాగా అప్ డేట్స్ ప్రకారం.. ఈ పేలుడు కారణంగా 8 మంది చనిపోయినట్లు సమాచారం అందుతుంది. గాయపడ్డ వారికి ఎల్ ఎన్ జే పీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

# జనం మెచ్చిన, జనం కోసం అనునిత్యం పోరాడిన అందెశ్రీకి జోహార్లు! జూపాక శ్రీనివాస్

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్10**

జన కవి, ప్రజా వాగ్గేయకారుడైన అందెశ్రీ సోమవారం హఠాన్మరణం చెందటం పట్ల సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ జూపాక శ్రీనివాస్ తీవ్రవిచారం వ్యక్తం చేశారు. అందెశ్రీ, అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నిరక్షరాస్యుడిగా, పశువుల కాపరిగా, ఇళ్ళు కట్టే మేస్త్రీగా జీవితాన్ని ప్రారంభించి, అనేక రకాలుగా శ్రమజేస్తూ, ఆ క్రమంలోనే సమాజంలోని అనేక అంశాల మీద అలవోకగా అశు కవిత్వాన్ని రచించిన అందెశ్రీ జన కవిగా తెలుగు సమాజంలో ప్రసిద్ధి చెందాడు. సమాజంలోని రుగ్మతలు, చెడుగులు, అన్యాయాలు, అక్రమాలు, అణచివేతలపై తిరుగుబాటు కవిత్వం వ్రాశాడు. సమాజంలో సగ భాగమైన మహిళలపై కొనసాగుతున్న వివక్ష, అన్యాయం, దుర్నీతిపై తన కలాన్ని ఎక్కుపెట్టాడు. "గంగ" అనేసినిమానే దీనికి సజీవ తార్కాణం.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై



మహోద్యమం ముందుకొచ్చినప్పుడు, " జయ జయ హే తెలంగాణ/ జననీ జయ కేతనం..." అంటూ గొప్ప గీతాన్ని రచించాడు. రాష్ట్ర సాధనలో యీ గీతం వజ్రాయుధంలా పని చేసింది. ఉద్యమకారులకు ఊపిరిగా నిలిచి, అద్భుతమైన పాత్రను పోషించింది. లక్షలాది విద్యార్థులు, యువతీ, యువకులకు కంఠోపాఠంగా నిలిచి, వారిని కార్యోన్ముఖులను చేసింది సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అమలు జరుగుతున్న సందర్భంగా," మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు/ మచ్చుకైనా లేదు చూడు మానవత్వమున్నవాడు "అంటూ వ్రాసిన గీతం నేటికీ లక్షలాది మెదళ్ళను కదిలిస్తూనే వున్నది. మనిషికి మానవత్వం ముఖ్యమని అనునిత్యం హెచ్చరిస్తూనే వున్నది. జన కవిగా, రచయితగా, ప్రజా వాగ్గేయకారుడిగా, ప్రపంచ యాత్రికుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా. అన్నింటికీ మించి, తెలంగాణ ఆత్మగా కొనసాగిన అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీవ్రమైన లోటు, పూడ్చలేనిది.అందెశ్రీ సృష్టించిన ప్రజాహిత సాహిత్యాన్నీ, సంస్కృతినీ నేటి తరం కవులు, కళాకారులు, గాయకులు ఆలోచనాపరులు అలవర్చుకోవలసిన అవసరం ఎంతగానే వున్నది. అందెశ్రీకి సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా నివాళులు అర్పిస్తున్నది.

# 12న ఖనిలో గోదావరి మహా హారతి

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్10**

గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని సమ్మక్క సారలమ్మల జాతర స్థలంలో మహా హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి బిజెపి నాయకులు క్యాతం వెంకటరమణ పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వెంకటరమణ మాట్లాడుతూ.. సకల చరచరా సృష్టికి జీవనాధారమైన జలాన్ని పూజించుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత గా కర్తవ్యం గా భావించాలని తెలియజేశారు. 2012 వ సంవత్సరం నుండి కార్తీక మాసంలో తెలంగాణలో గోదావరి నది మా తల్లికి హారతి కార్యక్రమాన్ని చేపట్టామని 14 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గోదావరి తీరప్రాంతాలలోని దేవాలయాల ఉన్న అన్ని



స్థలాలలో అధికారికంగా ప్రభుత్వం హారతి కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. బుధవారం కుంభహారతి, నక్షత్ర హారతి, ఏక హారతి, ధూపహారతి, కర్పూర హారతి ఇవ్వనున్నామని కావున కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు. పవర్ హౌస్ కాలనీ శివాలయ ప్రధాన అర్చకులు ఉజ్జల వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ, కలాడిలో జననం, కాశీలో మరణం, కురుక్షేత్రంలో ఖననం అయితే ఎంత పుణ్యం లభిస్తుందో దీపం వదలడం వలన అంతటి పుణ్యం ప్రాప్తిస్తుందని, మహిళలు సౌభాగ్యవంతులుగా నూరేళ్లు జీవిస్తారని ఈ ప్రాంతం వైభఓపెతంగా వెలుగొందుతుందని కావున గోదావరిఖని ప్రజలు బుధవారం నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమంలో పాల్గొనాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తాటి పెల్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమౌళి, గుండ మంజుల, అంశాల వీరేశం, గుండా రమేష్, మంగళ సింగ్, తనుకు మంజుల, గందె శ్రీ భవాని, ఆవునూరి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో అర్హత,అనుమతిలేని ల్యాబ్ లు,టెక్నీషియన్లు:డివైఎఫ్ఐ

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్10**

అవసరం లేకున్నా పరీక్షల పేరుతో అందిన కాడికి దోచుకుంటున్న ప్రైవేట్ హాస్పిటల్స్, ల్యాబ్స్. పారిశ్రామిక ప్రాంతంలో అనుమతిలేని ల్యాబ్స్ పైన అర్హత లేని టెక్నీషియన్స్ పైన వెంటనే సంబంధిత డి&ఎంహెచ్ఓ అధికారులు చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతంలో ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పటల్లో ఏదో ఒక మూలన రక్త మూత్ర ఇతర పరీక్షల పరికరాలను ఏర్పాటు చేసుకొని అర్హత లేని టెక్నీషియన్స్ తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వేలల్లో పరీక్షల పేరుతో డబ్బులు దండుకుంటున్నారని వారు ఆరోపించారు.పారిశ్రామిక ప్రాంతంలో ఏదైనా అనారోగ్యంతో హాస్పిటల్ కి వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఒకప్పుడు ఏదైనా వ్యాధి వస్తే సంబంధిత మందు గోలీలు ఇచ్చి పంపేవారని కానీ ఇప్పుడు ఎవరైనా హాస్పిటల్ కి వెళ్తే అవసరం లేకున్నా రక్త మూత్ర మరియు రక్త



కణాల పరీక్షలు చేయించుకోవాలని పేషెంట్లను భయభ్రాంతులకు గురిచేసి పరీక్షల పేరుతో వేల రూపాయలు దండుకుంటున్నా గాని అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. అంతే కాకుండా ఈ పరీక్షలు చేసే వ్యక్తులకు కనీస విద్యా అర్హత ఎం.ఎల్.టి గాని డి ఎం ఎల్ టి కానీ ఉండాలి. అలా అర్హత గల టెక్నీషియన్ ఎవ్వరు కూడా ల్యాబ్ లలో పని



చేయడం లేదని హాస్పటల్ యాజమాన్యాలే తక్కువ జీతాలకు వారికి తెలిసిన వారిని బంధువులను మిత్రులను టెక్నీషియన్స్ గా పెట్టుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి హాస్పటల్ యాజమాన్యాలపై సంబంధిత వ్యక్తులపై టెక్నీషియన్స్ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# 'మాయావినోదం'లో మేజిక్ రాజా


**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్10**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి జరిగిన 'మాయావినోదం' మేజిక్, మిమిక్రి, మైమ్ ముగింపు వేడుకలలో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా పాల్గొన్నారు. శుక్రవారం నుండి మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకలలో ఆదివారం రాజా హాజరై ఫ్లాష్ మేజిక్ ప్రదర్శించి, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు




నరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాల కృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, జీవీఎన్ రాజు, మల్లం రమేష్, సామల వేణు, మిమిక్రీ శ్రీనివాస్, మైమ్ మధు, కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్ ను అందుకున్నారు. కాగా ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్రం నుండి కొద్దిమంది కళాకారులను మాత్రమే ప్రదర్శనల కోసం ఎంపిక చేయగా.. వారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి మేజిక్ రాజాకు మాత్రమే అవకాశం దక్కడం విశేషం. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు, రామగుండం యూ ట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, రాజాకు అభినందనలు తెలిపారు.

# అందెశ్రీ కి అక్షర నివాళి



**-మిత్ర**

**పల్లవి:**
**అందెశ్రీ అల్లిన**
**అక్షరాల పూలమాల**
**తెలంగాణ తల్లి మెడలోవేసి**
**పాడేము జయజయ హేళ**
**అందెశ్రీ కి జోహారులంటూ**
**తెలంగాణ తల్లికి జేజేలంటూ**
**..అందెశ్రీ..**
**చరణం 1)**
**సంక్షోభ సమరాల వేళా**
**సరిగమలు శాంతినిచ్చేలా**
**ఎండిన తెలంగాణ నేలా**
**సాహిత్య జగతి నేలేలా**
**నిప్పుల వాగొకటి నీ హృదయ జ్వాలా**
**పంటలై పండేల వెలుగులై నిండేలా**
**జోహారులంటూ పాడేమో నీకు**
**జయ జయ గీతాల వీడ్కోలు నీకు**
**..అందెశ్రీ..**
**చరణం 2)**
**పశువులను కాసిన వేళా**
**కాపరనుకుందామా నీలా**
**నాగలి దున్నేటి రైతులా**
**సేద్యగాడిని మరిచేలా**
**దుంకినా మత్తడిలో అక్షర గలగలలు**
**బింక మెరుగని మది వేస్తున్న చిందులు**
**జోహారులంటూ పాడేము నీకు**
**అరుణోదయాన వీడ్కోలు నీకు**
**అందెశ్రీ నీవెంట**
**జనకవుల సేన**
**మాయమే కాలేని**
**కళవైన తావునా**
**తెలంగాణ చరితలో తేజస్సువైనావు**
**జనమాగాణాల్లో మొలకలై పుడతావు**

# ఇంటింటా సన్నబియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం



**అక్షర వేదం /మరిపెడ :-నవంబర్ 10.**

పేదోడింట పండగ వస్తేనే పరమాన్నం వండుకున్న రోజులు ఆనాడు రేవంతన్న సర్కారులో ఇంటింటా సన్న బియ్యంతో సంబరాలు.

జై కాంగ్రెస్
జై రేవంత్ రెడ్డి
జై జై రామచంద్రు నాయక్.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం సాధించి జెండా ఎగరవేస్తుంది

**అక్షర వేదం/మరిపెడ మండలం కేంద్రం:- నవంబర్ 10.**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ ని ఆశ్రయించి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించబోతున్న జూబ్లీహిల్స్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటూ విజయోత్సవ ర్యాలీలో సంతోషంగా అందరు పాల్గొంటామని ధీమా వ్యక్తం చేస్తున్న నాయకులు షేక్ తాజుద్దీన్ కాంగ్రెస్ పార్టీ మరిపెడ మండల అధ్యక్షులు ఆనందం వ్యక్తం చేశారు....


# ఐదేళ్ల విరామం తర్వాత భారత్-చైనా మధ్య ఫ్లైట్ సర్వీస్




**న్యూఢిల్లీ -వంబర్ 10 అక్షర వేదం**
చైనా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ఆదివారం షాంఘై-ఢిల్లీ విమాన సర్వీసును ప్రారంభించింది. 95 శాతం ఆక్యుపెన్సీతో ఈ విమానం నడిపింది. ఐదేళ్ల విరామం తర్వాత భారత్‌కు నేరుగా విమాన సర్వీసులను నడుపుతున్న చైనా తొలి విమానయాన సంస్థగా ఈస్ట్రన్ ఎయిర్‌లైన్స్ నిలిచింది. ఎంయూ 563 విమానం.. 248 మంది ప్రయాణికులతో షాంఘైలోని పుడాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయల్దేరింది.భారత్‌కు చెందిన ఇండిగో సంస్థ సోమవారం నుంచి ఢిల్లీ-గువాంగ్‌ఝౌకు విమాన సర్వీసులను నడపనుంది. షాంఘై-ఢిల్లీ మార్గం అత్యంత కీలకమైనది. ఈ నూతన విమాన సర్వీసువల్ల రెండు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధ రాకపోకలు పెరుగుతాయని చైనా అధికారిక 'గ్లోబల్ టైమ్స్' పత్రిక పేర్కొంది.కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020లో రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఆ తర్వాత కరోనా ప్రభావం తగ్గినా తూర్పు లఢఖ్‌లో ఉద్రిక్తతలవల్ల విమాన సర్వీసుల పునరుద్ధరణ సాధ్యం కాలేదు. ఈ క్రమంలో నవంబర్ 26న రెండు దేశాల మధ్య విమాన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. నాడు కోల్‌కతా నుంచి బయల్దేరిన ఇండిగో విమానం గువాంగ్‌ఝౌలో దిగింది.

# 16 ఏండ్లలోపు వారికి సోషల్‌మీడియా నిషేధం..

### ప్రకటించిన ఆస్ట్రేలియా ప్రధాని



**న్యూఢిల్లీ వంబర్ 10 అక్షర వేదం**
ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కీలక ప్రకటన చేశారు. దేశంలో 16 ఏండ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాల వాడకాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ సేఫ్టీ ఎమెడ్మెంట్ బిల్-2024 ఈ ఏడాది డిసెంబర్ 10 నుంచి అమల్లోకి రానుంది. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌చాట్, రెడిట్, యూట్యూబ్ తదితర మాధ్యమాలకు ఈ చట్టం వర్తించనుంది.సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా నిషేధాన్ని విధిస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం గతేడాది కొత్త చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఆ బిల్లుకు ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ ఆమోద ముద్ర వేసింది. ప్రతినిధుల సభలో 102 ఓట్ల బలంతో బిల్లుకు ఆమోదం లభించింది. సెనెట్‌లో ఈ బిల్లుకు అనుకూలంగా 34, వ్యతిరేకంగా 19 ఓట్లు వచ్చాయి. ఈ బిల్లు ప్రకారం.. 16 ఏండ్ల లోపు పిల్లల సామాజిక మాధ్యమ ఖాతాలను నిరోధించడంలో వ్యవస్థాగతంగా విఫలమైతే సామాజిక మాధ్యమాలకు 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల వరకు జరిమానా విధిస్తామని ప్రభుత్వం హెచ్చరించింది. అంటే మన భారత కరెన్సీ ప్రకారం రూ.273 కోట్లకు పైమాటే. బిల్లు చట్ట రూపం దాల్చితే సోషల్ మీడియాపై నిషేధం విధించిన తొలి దేశంగా ఆస్ట్రేలియా రికార్డుకెక్కనుంది.

# అంతర్జాతీయ ప్రమాణాలను పాటించకపోతే మూతే


### ఔషధ కంపెనీలకు కేంద్రం జనవరి 1 తుది గడువు




**న్యూఢిల్లీ వంబర్ 10 అక్షర వేదం**
మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో దగ్గు మందు తాగిన చిన్నారులు మరణించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం డ్రగ్స్ మాన్యుఫ్యాక్చరర్లకు గట్టి హెచ్చరిక పంపింది. ఔషధాల తయారీ కంపెనీలన్నీ తప్పనిసరిగా అంతర్జాతీయ ఉత్తమ తయారీ పద్ధతులను పాటించాలని, లేదంటూ మూసివేత తప్పదని కేంద్ర ఔషధాల ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఆదేశించింది. గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ (జీఎంపీ)ని వచ్చే జనవరి 1 నాటికి పాటించాలని స్పష్టం చేసింది.ఈ గడువును పొడిగించేది లేదని తెలిపింది. సంవత్సరానికి రూ.250 కోట్లు కన్నా తక్కువ టర్నోవరు కలిగిన 1,470 కంపెనీలకు ఈ ఆదేశాలిచ్చింది. సవరించిన ప్రమాణాలను పాటించడానికి ఇచ్చిన మినహాయింపు పొడిగింపు కోసం 2025 మే నెలకు ముందు దరఖాస్తు చేసిన ఈ చిన్న కంపెనీలకు గతంలో 2026 జనవరి 1 వరకు గడువు ఇచ్చారు.


# ఢిల్లీ పేలుళ్ల చరిత్ర

**న్యూఢిల్లీ - నవంబర్ 10 అక్షర వేదం**



ఢిల్లీ ఎర్రకోటకు సమీపంలో తాజా కారు బాంబు పేలుడు ఘటనతో దేశ యావత్తు ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గతంలో ఇక్కడ 1997, 2000లోనూ పేలుళ్లు చోటు చేసుకున్నాయి. ఎర్రకోటకు సమీపంలో గతంలో జరిగిన ప్రధాన ఘటనలు..
1996, మే 25: లజ్‌పత్ నగర్ సెంట్రల్ మార్కెట్‌లో బాంబు పేలుడు. 16 మంది పౌరులు మృతి
1997 అక్టోబర్‌లో:ఆయా ఘటనల్లో ముగ్గురు మృతి చెందారు. నవంబర్‌లో ఎర్రకోటకు సమీపంలో మరో ముగ్గురు మృతి చెందారు. పంజాబీ బాగ్ పేలుడు ఘటనలో . నలుగురు మృతి చెందారు.
2000 జూన్ 18: ఎర్రకోటకు సమీపంలో పేలుళ్లు. ఇద్దరు మృతి.
2005 మే 22: లిబర్టీ, సత్యం సినిమా హాల్స్‌లో రెండు పేలుళ్లు. ఒకరు మృతి,
2005 అక్టోబర్ 29: సరోజిని నగర్, పహార్‌గంజ్, గోవింద్‌పురిలలో మూడు బాంబు పేలుళ్లు. 62 మంది మృతి.
100మందికిపైగా గాయాలు
2006 ఏప్రిల్ 14: జామా మసీద్ ఆవరణలో రెండుచోట్ల పేలుళ్లు. 14 మందికి గాయాలు
2008 సెప్టెంబర్ 13: కరోల్‌బాగ్ వరుసగా ఐదు బాంబు పేలుళ్లు. 30మంది మృతి. 90 మందికిపైగా గాయాలు.
2008 సెప్టెంబర్ 27: మెహ్రౌలీ పూల మార్కెట్‌లో పేలుడు. ముగ్గురు మృతి, 23 మందికి గాయాలు.

# కేసు పరిష్కారం కోసం పిలిచి.. మహిళపై న్యాయవాది అత్యాచారం



**లక్నో -వంబర్ 10 అక్షర వేదం**
ఒక న్యాయవాది కేసు పరిష్కారం కోసం మహిళను పిలిపించాడు. కారులోకి ఎక్కించుకుని మద్యం తాగించాడు. హెూటల్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ న్యాయవాదిని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 37 ఏళ్ల మహిళపై గతంలో జరిగిన అత్యాచారం కేసు కోర్టులో పెండింగ్‌లో ఉన్నది. 55 ఏళ్ల న్యాయవాది జితేంద్ర నిందితుల తరపున కోర్టులో వాదిస్తున్నాడు. రాజీ కోసం ఆ మహిళను సంప్రదించాడు.కాగా, నవంబర్ 6న ఈ కేసు పరిష్కారం కోసం చర్చించేందుకు న్యాయవాది జితేంద్ర ఆ మహిళను పిలిపించాడు. ఆమెను నమ్మించి కారులోకి ఎక్కించాడు. ఆ మహిళతో మద్యం తాగించాడు. మత్తులో ఉన్న ఆమెను హోటల్ రూమ్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు.మరోవైపు నవంబర్ 7న బాధిత మహిళ ఏక్తా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. న్యాయవాది జితేంద్రను ఆదివారం అరెస్ట్ చేశారు. అతడ్ని కోర్టులో ప్రవేశపెట్టిన తర్వాత రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

**-ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు**
**-హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు**

**కొచ్చి, - వంబర్ 10 అక్షర వేదం**
కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు.



కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించినట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.

# యూఎస్ నుంచి చమురు దిగుమతులు పైపైకి

**ట్రంప్‌నకు మోడీ దాసోహం**
**హెచ్‌పీసీఎల్, ఎంఆర్‌పీఎల్ భారీగా దిగుమతి**

**న్యూఢిల్లీ - వంబర్ 10 అక్షర వేదం**
అమెరికా నుంచి భారత చమురు దిగుమతులు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల యూఎస్ అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ ఆంక్షలకు బెదిరి ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశం నుంచి భారీగా చమురు కొనుగోళ్లను పెంచేలా చమురు కంపెనీలపై ఒత్తిడి తెచ్చారని ఇటీవలి వరుస గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. చౌకగా లభించే రష్యా చమురును తగ్గించుకోవడంతో పాటు యుఎస్ నుంచి దిగుమతులను పెంచేశారు. ప్రభుత్వ రంగ రిఫైనరీ సంస్థలైన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్), మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్ (ఎంఆర్‌పీఎల్) సంస్థలు ఇటీవల 50 లక్షల బ్యారెళ్ల చమురును అమెరికా,



మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి కొనుగోలు చేశాయని రాయిటర్స్ వెల్లడించింది.ఎంఆర్‌పీఎల్ జనవరి 1-7 కాలానికి గాను 10 లక్షల బ్యారెళ్ల చమురుకు ఆర్డర్ పెట్టింది. యూఎస్ వెస్ట్ టెక్సాస్, అబుదాబీ నుంచి 20 లక్షల బ్యారెళ్ల చమురును హెచ్‌పీసీఎల్ కొనుగోలు చేసింది. ఈ ఏడాది అక్టోబర్ అమెరికా నుంచి భారత్‌కు గత ఐదేండ్లలో ఎప్పుడూ లేని గరిష్ట స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. భారతదేశం మొత్తం ముడి చమురు దిగుమతుల్లో యూఎస్ వాటా 12 శాతానికి పెరిగింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో ఇది 4.5 శాతంగా ఉంది. డేటా అనలిటిక్స్ సంస్థ కెప్లర్ నివేదిక ప్రకారం.. అక్టోబర్‌లో యూఎస్ నుంచి భారత్ రోజుకు సగటున 5,68,000 బ్యారెల్స్ ముడి చమురును దిగుమతి జరిగింది. 2021 మార్చి తర్వాత ఈ స్థాయిలో దిగుమతులు జరగడం ఇదే మొదటిసారి. సెప్టెంబరులో దిగుమతులైన 2,07,000 బ్యారెల్స్‌తో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ కావడం ఆందోళనకరం. ఇది ట్రంప్ ఆంక్షలకు భారత్ తలొగ్గిందనడానికి నిదర్శనమని నిపుణులు భావిస్తున్నారు.


# అస్సాంలో బహుభార్యత్వ నిషేధ బిల్లుకు ఆమోదం

**గువాహటి వంబర్ 10 అక్షర వేదం**



బహుభార్యత్వాన్ని నిషేధించే బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ ఆదివారం చెప్పారు. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించవచ్చునని తెలిపారు.రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో ఉన్న ప్రాంతాలకు ఇది వర్తించదన్నారు. బహుభార్యత్వ బాధిత మహిళలు తమ జీవితాలను కొనసాగించడంలో ఇబ్బందులు పడకుండా చూడటం కోసం, వారికి ఆర్థిక సాయం చేసేందుకు కొత్తగా ఓ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ బిల్లును ఈ నెల 25న శాసన సభలో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

# రోహింగ్యాల పడవ మునక.. వందల మంది గల్లంతు



**న్యూఢిల్లీ -వంబర్ 10 అక్షర వేదం**
మయన్మార్ నుంచి దాదాపు 300 మంది రోహింగ్యాలతో బయల్దేరిన ఓ పడవ సముద్రంలో మునిగిపోయింది. ఆదివారం థాయిలాండ్-మలేసియా సరిహద్దుకు సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుందని, కేవలం 10 మంది ప్రాణాలతో బయటపడ్డారని, ఒకరి మృతదేహం లభించిందని మలేసియా మార్‌టైమ్ అథారిటీ హెడ్ ముస్తఫా చెప్పారు. పడవలోని మిగతావాళ్ల ఆచూకీ గల్లంతైందని అధికారులు చెబుతున్నారు.సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నట్టు తెలిపారు. మయన్మార్‌లోని బటిండాగ్ నుంచి వందలాది మంది రోహింగ్యా శరణార్థులతో ఈ పడవ బయల్దేరి ఉంటుందని, మయన్మార్‌లో నెలకొన్న దారుణమైన పరిస్థితులతో వారంతా ఆ దేశం నుంచి పారిపోతున్నారని 'రాయిటర్స్' కథనం పేర్కొన్నది.

# బిజినెస్

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

### 319 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్..



దేశీయ స్టాక్ మార్కెట్లు వారంలో తొలిరోజు లాభాల్లో ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాల మధ్య మార్కెట్లు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. అత్యధికంగా హెచ్‌సీఎల్, బజాజ్ ఫైనాన్స్ భారీ లాభాలను నమోదు చేశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,198.20 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 83,197.67 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్టంగా 83,754.49 పాయింట్లు పెరిగింది. చివరకు 319.07 పాయింట్లు పెరిగి 83,535.35 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82.05 పాయింట్ల లాభంతో 25,574.35 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 6 పైసలు తగ్గి 88.71 వద్ద ముగిసింది. దాదాపు 1,787 షేర్లు పుంజుకోగా.. 2,183 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరగ్గా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం తగ్గింది. మీడియా మినహా, మిగతా అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐటీ ఇండెక్స్ 1.6 శాతం, ఫార్మా ఇండెక్స్ దాదాపు 1 శాతం, మెటల్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగాయి.నిఫ్టీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాభాలను ఆర్జించగా.. ట్రెంట్, అపోలో హాస్పిటల్స్, మ్యాక్స్ హెల్త్‌కేర్, పవర్ గ్రిడ్, టాటా కన్స్యూమర్ నష్టపోయాయి. యూఎస్ సెనేట్ షట్‌డౌన్‌ను ముగించాలని నిర్ణయించిన తర్వాత సోమవారం యూరప్, ఆసియా మార్కెట్లు లాభపడ్డాయి. ఆదివారం ఆలస్యంగా జరిగిన ఓటింగ్‌లో ఫెడరల్ ప్రభుత్వానికి నిధులు సమకూర్చడానికి రాజీ బిల్లును ఆమోదించే ప్రక్రియను సెనేట్ ప్రారంభించింది. అయితే, డెమొక్రాట్లు అభ్యంతరం వ్యక్తం చేసి ప్రక్రియను ఆలస్యం చేస్తే తుది ఆమోదం చాలా రోజులు పట్టే అవకాశం ఉంది.

## మరోసారి షాక్ ఇచ్చిన బంగారం, వెండి.

### ఒకేరోజు భారీగా పెరిగిన ధరలు



**న్యూఢిల్లీ,**
పసిడి ధరలు కొనుగోలుదారులకు మరోసారి షాక్ ఇచ్చాయి. సోమవారం మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పరిగాయి. 24 క్యారెట్ల పసిడి రూ.1,300 పెరిగి తులానికి రూ.1,25,900 కి చేరుకుంది. వెండి సైతం రూ.2,460 పెరిగి కిలో ధర రూ.1,55,760కి చేరుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అమెరికా ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటం, డాలర్ విలువ పడిపోవడంతో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దాంతో డిమాండ్ పెరిగి ధరలు పెరిగాయి. ఫెడరల్ రిజర్వ్ తదుపరి సమావేశంలో వడ్డీ రేటు తగ్గుతుందనే అంచనాలు కూడా బంగారం ధరలకు మద్దతు ఇస్తున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ నిపుణుడు సౌమిల్ గాంధీ తెలిపారు.వెండి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. శుక్రవారం కిలోకు రూ.1,53,300 నుంచి ప్రస్తుతం రూ.1,55,760కి చేరాయి. ప్రపంచ మార్కెట్లో బంగారం, వెండి ధరలు కూడా పెరిగాయి. స్పాట్ బంగారం ఔన్సుకు దాదాపు 2.08శాతం పెరిగి 4,082.84 డాలర్లకు చేరుకోగా.. వెండి 3.30శాతం పెరిగి ఔన్సుకు 49.93 డాలర్లకు పెరిగింది. ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతిన్ త్రివేది ప్రకారం.. అమెరికా ప్రభుత్వం తిరిగి ప్రారంభమయ్యే సంకేతాలు, బలహీనమైన డాలర్ కారణంగా బులియన్ మార్కెట్లో సానుకూల సెంటిమెంట్ బలపడింది.

## హీరో సరికొత్త ఈ-స్కూటర్.. ప్రారంభ ధర రూ.1.02 లక్షలు


**న్యూఢిల్లీ,**
ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ హీరో మరో ఎలక్ట్రిక్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. విదా వీఎక్స్2 పేరుతో ఈ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది 3.4 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.02 లక్షలుగా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. పాత మాడల్‌తో పోలిస్తే ఈ నయా మాడల్‌లో నూతన ఫీచర్స్, మూడు బ్యాటరీ ఫీచర్స్ 2.2 కిలోవాట్లు, 3.4 కిలోవాట్ల బ్యాటరీ సామర్థ్యంతో తీర్చిదిద్దింది.3.4 కిలోవాట్ల బ్యాటరీ కలిగివున్న ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 100 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. గంటకు 70 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఈ స్కూటర్ బ్యాటరీలు రెండు పూర్తిస్థాయి రీచార్జింగ్ కావాలంటే గరిష్ఠంగా ఏడు గంటలు పట్టనున్నది. 4.3 ఇంచుల డిజిటల్ డిస్‌ప్లే కలిగిన ఈ స్కూటర్‌ను స్మార్ట్‌ఫోన్‌తో కనెక్టింగ్ చేసుకోవచ్చును. దీంతో నావిగేషన్, మ్యూజిక్ కంట్రోల్, కాల్ అలర్ట్ కూడా కనిపించనున్నది.



# స్పోర్ట్స్

## నా కలల టోర్నీ అదే.. అవకాశమిస్తే రఫ్ఫాడిస్తా..!

**న్యూఢిల్లీ,**
టీ20లు అంటేనే చిచ్చరపిడుగుల హవా. ఈ ఫార్మాట్‌లో దంచికొట్టే ఆటగాళ్లు చాలామందే ఉన్నా తానే టాప్ అని చాటుకుంటున్నాడు భారత ఓపెనర్ అభిషేక్ శర్మ . ఐపీఎల్ నుంచి ఈ ఏడాది అంతర్జాతీయ మ్యాచ్లలోనూ అదరగొడుతున్న అభి పొట్టి క్రికెట్‌ను ఏలుతున్నాడు. ప్రత్యర్థి ఎవరైనా సరే దంచుడే పరమావధిగా ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ నంబర్ 1 ర్యాంక్‌లో తిష్ట వేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన అభిషేక్ తన కలల టోర్నీ కోసం ఎదురుచూస్తున్నాని అంటున్నాడు. ఇంతకు అతడి డ్రీమ్ టోర్నీ ఏంటో తెలుసా..?పొట్టి క్రికెట్‌లో భీకర ఫామ్‌తో బౌలర్లకు దడ పుట్టిస్తున్న అభిషేక్ శర్మ ఓపెనర్‌గా స్థిరపడిపోయాడు. మెరుపు బ్యాటింగ్‌తో శుభారంభాలు ఇస్తూ టీమిండియాకు ప్రధాన అస్త్రంగా మారిన అతడు వరల్డ్ కప్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ కోసం తాను సిద్ధమవుతున్నట్టు చెప్పాడీ సూపర్ స్ట్రయికర్.
వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ నా కెరీర్లోనే అతిపెద్ద టోర్నీ కానుంది. చెప్పాలంటే అది నా కలల టోర్నమెంట్. నేను వరల్డ్ కప్ కోసం సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ నాకు ఈ మెగా ఈవెంట్‌లో ఆడే అవకాశం వస్తే రఫ్ఫాడిస్తా' అని తన మనసులోని మాట చెప్పేశాడీ డాషింగ్ ఓపెనర్. ఆసియా కప్‌లో 314 రన్స్‌తో చెలరేగిన అభిషేక్.. ఆసీస్ గడ్డపై విధ్వంసక ఆటతో రెచ్చిపోయాడు. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరాడు.
టీ20ల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయికి చేరిన భారత క్రికెటర్‌గా అవతరించాడీ లెఫ్ట్ హ్యాండర్. కంగారూలతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో 163 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడీ డేరింగ్ బ్యాటర్. 200ల స్ట్రయిక్ రేటుతో ఆడుతున్న అభి.. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే వరల్డ్ కప్ ఆడడం పక్కా అంటున్నారు విశ్లేషకులు.



ప్రస్తుతం 925 రేటింగ్ పాయింట్స్‌తో అభిషేక్ టీ20ల్లో నంబర్ 1 ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

**భారత్‌లో 5, లంకలో 2**

వచ్చే ఏడాది పురుషుల టీ20 ప్రపంప కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న విషయం తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ బెర్తులు ఖరారు కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేస్తోంది ఐసీసీ. మొదటగా వేదికల్ని ఖరారు చేయాలి కాబట్టి.. ఆతిథ్య దేశాలైన భారత్‌లో ఐదు, లంకలోని రెండు నగరాలను ఎంపిక చేసింది ఐసీసీ. అహ్మదాబాద్, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, ముంబై.. శ్రీలంకలో కొలంబో, క్యాండీ సిటీల్లో ప్రపంచ కప్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అహ్మదాబాద్‌లోనే మార్చి 8న ఫైనల్ జరుగనుంది. సెమీఫైనల్స్ కోసం ఒకటి కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాలను ఆడించాలని షార్ట్ లిస్ట్ చేశామని ఐసీసీ తెలిపింది. అయితే.. ముంబైలోని వాంఖడే స్టేడియం పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం.

## మెరిసిన మను, ఇషా..

### ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్

**కైరో**
ప్రతిష్టాత్మక ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్ల పతక జోరు కొనసాగుతున్నది. సోమవారం జరిగిన మహిళల 25మీటర్ల పిస్టల్ టీమ్‌ఈవెంట్‌లో భారత త్రయం ఇషాసింగ్ (583), మనుభాకర్ (580), సురుచి ఇందర్‌సింగ్ (577) 1740 స్కోరుతో రజత పతకంతో మెరిసింది. ఆద్యంతం హోరాహోరీగా సాగిన తుదిపోరులో ఇషాసింగ్, మను భాకర్ అద్భుత ప్రదర్శన కనబరిచారు.ఫైనల్‌కు ముందు జరిగిన అర్హత పోరులో ఇషా స్థాయికి తగ్గ ఆటతీరు కనబరిచింది. 13 ఏండ్ల వయసులోనే జాతీయ చాంపియన్ అయిన ఇషా 583 స్కోరుతో నాలుగో స్థానంతో ఫైనల్ బెర్తు దక్కించుకుంది. మరోవైపు డబుల్ ఒలింపియన్ మనుభాకర్ 580 స్కోరుతో ఆరో స్థానంతో తుది పోరులో నిలిచింది. 19 ఏండ్ల యువ షూటర్ సురుచి



కూడా జతకలువడంతో భారత్‌కు వెండి పతకం ఖాయమైంది. అంతకుముందు జరిగిన 25మీటర్ల వ్యక్తిగత పోరులో ఇషాసింగ్, మనుభాకర్ పతకాలు దక్కించుకోలేకపోయారు.

## హలో ఛాంపియన్లు తస్మాత్ జాగ్రత్త..

### ఆ కంపెనీల 'పీఆర్' మాయలో పడకండి..!



**న్యూఢిల్లీ,**
వరల్డ్ కప్ విజేతగా యావత్ భారతాన్ని సంబురాల్లో ముంచెత్తిన మహిళా క్రికెటర్లపై కానుకలు కురుస్తున్నాయి. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వాలు భారీ నగదు ప్రోత్సాహకాలతో అభినందిస్తుంటే.. మరోవైపు ప్రచారకర్తలుగా మీరే కావాలని పలు కంపెనీలు కోరుతున్నాయి. ప్రపంచకప్ ఛాంపియన్లతో తమ బ్రాండ్ వాల్యూ పెంచుకునేందుకు పలు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత క్రికెటర్లను సునీల్ గవాస్కర్ హెచ్చరించాడు. ప్రచారం కోసం పాకులాడే కొన్ని కంపెనీల పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) మాయలో పడొద్దని.. తస్మాత్ జాగ్రత్త అని సన్నీ సూచించాడు.
ప్రపంచ కప్ విజయోత్సాహంలో ఉన్న భారత క్రికెటర్లతో ఒప్పందం కోసం పలు బ్రాండ్లు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థలు స్టార్ ప్లేయర్లను సంప్రదించాయి కూడా. పేరుకు పేరు ఆదాయానికి ఆదాయం వచ్చే అవకాశముండడంతో క్రికెటర్లు ఓకే చెప్పడం ఆలస్యం కాకపోవచ్చు. అయితే.. కొన్ని కంపెనీలు అబద్దపు వాగ్దానాలు చేస్తాయని, ఆశపడి మోసపోవద్దని హర్మన్‌ప్రీత్ కౌర్ బృందాన్ని గవాస్కర్ హెచ్చరిస్తున్నాడు. అతడు ఊరికనే భారత క్రికెటర్లకు సూచనలు చేయడం లేదు. 1983లో తొలిసారి విశ్వ విజేతగా నిలిచిన తమకు ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని 'జాగ్రత్త సుమా' అని చెబుతున్నాడు.

**ఏండ్లు గడిచినా సున్నా..**

'కపిల్ దేవ్ సారథ్యంలో భారత జట్టు 1983 వరల్డ్ కప్ విజేతగా నిలిచింది. అప్పటి జట్టులోని క్రికెటర్లను మీడియా ఆకాశానికెత్తేసింది. పలు కంపెనీలు కొన్ని హామీలు ఇచ్చాయి. కానీ, చివరకు అవేమీ మా చేతికి అందలేదు. అలాఅనీ మీడియాను తప్పుపట్టను. ఎందుకంటే వాళ్లకు మా ద్వారా మరింత ప్రచారం వచ్చింది. అందుకే చెబుతున్నా మీకు ప్రామిస్ చేసిన కొన్ని అవార్డులు రాలేదని నిరాశ చెందకండి. భారత్‌లోని కంపెనీలు, ప్రకటన సంస్థలు, కొందరు వ్యక్తులు ఉచిత పబ్లిసిటీ కోసం కాచుకొని ఉంటారు.





## రాజాసాహెహెబ్‌పై పెరుగుతున్న అంచనాలు


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ "ది రాజా సాబ్" చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. "ది రాజా సాబ్"లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10-14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో "ది రాజా సాబ్" ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, "ది రాజా సాబ్" ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.

## ఇక పై అలాంటి పాత్రలు చేయను..

### షాకింగ్ విషయం చెప్పిన మీనాక్షి

ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత హిట్ 2 సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ మీనాక్షి చౌదరి.వరుసగా లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో అలరించింది. వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకుంది. పెద్ద హీరోలతో చేసిన సినిమాలు ఫ్లాప్స్ అయితే తనను బాధ్యురాలిని చేశారని తెలిపింది.లక్కీ భాస్కర్ సినిమాతో తన లక్ మారిందని చాలా మంది అంటున్నారని... ఆ సినిమా నచ్చిందని.. కానీ ఇకపై పిల్లల తల్లి పాత్ర వస్తే నో చెప్పేస్తానని తెలిపింది. తన హైట్ 6.2 అని.. దీంతో తనతో కలిసి మాట్లేందుకు అమ్మాయిలు కూడా ఇష్టపడేవాళ్లు కాదని తెలిపింది.సీనియర్ హీరోలతో నటించేందుకు తనకు ఎలాంటి ప్రాబ్లమ్స్ లేవు అని.. అదో జోనర్ గా భావిస్తానని తెలిపింది. వెంకీతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా చేయడం చాలా ఎంజాయ్ చేశానని.. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో విశ్వంభర సినిమా చేయడం గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపింది.తన మీద రూమర్స్ వచ్చినప్పుడు కోపం వస్తుందని.. సోషల్ మీడియాలో అందుబాటులో ఉంటానని.. ఏదైన ఉంటే తానే అనౌన్స్ చేస్తానని చెప్పుకొచ్చింది. సౌత్ ఇండియన్ కల్చర్ తనకు చాలా ఇష్టమని చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.






## తండ్రిని మించిన తనయుడు..

### రెండ్రోజుల్లోనే చిరు రికార్డ్ బ్రేక్ చేసిన చరణ్

మెగా కుటుంబం మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి,మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినిమాలు, పాటలు, అప్‌డేట్స్‌తో అభిమానుల ఆనందం పీక్స్‌కి చేరుకుంది . అయితే ఈసారి తండ్రి కొడుకుల మధ్య యూట్యూబ్ రికార్డుల రేసు చర్చనీయాంశంగా మారింది. చిరంజీవి తాజా చిత్రం మనశంకర వరప్రసాద్ గారు చిత్రం నుంచి ఇటీవల విడుదలైన 'మీసాల పిల్ల' పాట సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ మెలోడీ కేవలం కొన్ని రోజుల్లోనే యూట్యూబ్‌లో 50 మిలియన్ వ్యూస్ సాధించి చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సాంగ్‌పై అభిమానులు చేసిన రీల్స్, షార్ట్ వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.అయితే ఇప్పుడు ఆ రికార్డును కొడుకు రామ్ చరణ్ బీట్ చేయడం విశేషం. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాట కేవలం రెండు రోజుల్లోనే 50 మిలియన్ వ్యూస్ దాటింది. 35 గంటల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం.తెలుగు మాత్రమే కాకుండా నాలుగు భాషల్లో విడుదలైన ఈ వీడియో సాంగ్ యూట్యూబ్ ట్రెండింగ్ లిస్టుల్లో టాప్ ప్లేస్‌ను దక్కించుకుంది. మరోవైపు చిరంజీవి పాట మాత్రం తెలుగులో మాత్రమే లిరికల్ వీడియోగా విడుదలై, మూడు వారాల్లో 50 మిలియన్ వ్యూస్ సాధించింది.తండ్రి -కొడుకులిద్దరూ ఒక్కొక్కరుగా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేస్తుండటంతో, అభిమానులు "మెగా మ్యూజిక్ ఫెస్టివల్ కొనసాగుతోంది" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు సెట్ చేస్తున్న ఈ రికార్డులు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయం అంటున్నారు.



## అప్ కమింగ్ సినిమాలపై ఆశలు పెట్టుకున్న కృతీశెట్టి

ఉప్పెన సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసి, తొలి చిత్రంతోనే విజయాన్ని అందుకున్న కృతీ శెట్టి కెరీర్ ప్రస్తుతం ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలుగులో అవకాశాలు తగ్గిపోవడం, ఇతర భాషల్లోనూ ఆశించినంత విజయం దక్కకపోవడంతో, ఆమె ఇప్పుడు తన అప్‌కమింగ్ చిత్రాలపైనే ఆశలు పెట్టుకున్నారు. మలయాళంలో ఏఆర్ఎం మినహా ఇటీవల కాలంలో కృతీకి పెద్దగా విజయాలు లేవు. ప్రస్తుతం తమిళంలో మూడు చిత్రాలతో ఆమె బిజీగా ఉన్నారు. రవి మోహన్ సరసన నటించిన జీనీ చాలా కాలంగా వాయిదా పడుతుండగా, కార్తీతో కలిసి చేసిన వా వాతియార్ కూడా పెండింగ్‌లో ఉంది. దీపావళికి విడుదల కావాల్సిన ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా ఆలస్యమైంది.

## ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల




ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.